302987

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుతున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా ?

SIMULTANEOUSLY ... VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55. సంచిక 192

విజయవాడ, మంగళవారం 15—10—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుట 12 పైసలు

అందమునకు. నాణ్యతకు.
సింగార్ నగల నే.
కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రిజిస్టర్డు)
H.O. మచిలీపట్నం (A.P.)

ఉత్తర వియత్నాంపై బాంబింగ్ పూర్తిగా నిలిపివేయడం అవసరం

సమితి సర్వప్రతినిధి సభలో ప్రధాని ఇందిరాగాంధీ ఉద్ఘాటన

పశ్చిమాసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారం కనుగొనాలని సూచన

న్యూయార్క్, అక్టోబరు 14:

వియత్నాంలో యుద్ధం కొనసాగడం నిరంతర ఆందోళన కారణమని అభివర్ణిస్తూ, తమ భవితవ్యాన్ని శాంతియుతంగా ఇతరుల జోక్యంతో నిమిత్తం లేకుండాను నిర్ణయించుకొనే హక్కు వియత్నాంలకు లభించ యిదం అవసరమని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు సమితి సర్వప్రతినిధి సభలో ఉద్ఘాటించారు.

ఉత్తర వియత్నాంపై బాంబింగ్ పూర్తిగా విరమించడంలోనే ఇకమీదట జరుగవలసిన పని ప్రధానంగా ఆధారపడి ఉన్నదని భారత దేశం విశ్వసిస్తున్నదనికూడా శ్రీమతి గాంధి అన్నారు. "మేము పక్షపాత వైఖరిలో ఈ సూచన చేయడం లేదు. శాంతి సుస్థిరతల పట్ల మాకుగల నిజమైన కోరికయే ఇందుకు కారణం" అని ఆమె వివరించారు.

పశ్చిమాసియా సంక్షోభాన్ని (ఆందోళన కలిగిస్తున్న మరొక సమస్య) రాజకీయ పద్ధతులద్వారా పరిష్కరించుకోవాలని శ్రీమతి గాంధి సూచించారు.

"బలప్రయోగంతోగాని, శాశ్వత శత్రుత్వంతోగాని నిర్ణయించే సరిహద్దులని ప్రతిపాదికపై ఈప్రాంతంలో ఆయారాజ్యాల భద్రతను సార్వభౌమ్యాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించే వీలులేదని గుర్తిస్తే ఇందుకు తగు అవకాశాలు లభిస్తాయి. అని ఆమె అన్నారు.

ఏ రూపంలోనైనాసరే జాతి విచ్ఛిన్నకు పించినంత కాలం అంతర్జాతీయ సంక్షేమానికి ముప్పు తప్పదని భారత ప్రధాని నొక్కి చెప్పారు.



ఆంధ్రప్రాంత విశ్వహిందూ పరిషత్ సమావేశం సమీపాన్న రోజున ... రాజగురు శ్రీ వామదేవగురు. ఆయనకు ఎడమ ప్రక్కన శ్రీ శివశంకర్ అప్టె (అఖిలభారత విశ్వహిందూ పరిషత్ ప్రధానకార్యదర్శి) కుడి ప్రక్కన రాజగురు కార్యదర్శి శ్రీ విద్యాధర శుక్ల. చివరకూర్చున్నది అధ్యక్షత వహించిన శ్రీ నిత్యానందస్వామి

కేంద్ర ఉద్యోగుల నిరాహారదీక్ష

హైదరాబాద్‌లో 8 మందితో ప్రారంభం

హైదరాబాద్ అక్టోబరు 14: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల కార్యాచరణ సమితి ప్రతినిధులు ఎనిమిది మంది రాజధానిలో నేటి ఉదయం తమ మూడు రోజుల నిరాహారదీక్షను ప్రారంభించారు.

సెప్టెంబర్ 19న తేదీన సమ్మెలో పాల్గొన్నవారి పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దండన చర్యలను నిరసిస్తూ ఢిల్లీలో నిరాహారదీక్ష జరుపుతున్న ఉద్యోగుల నాయకులకు సానుభూతి సూచకంగా రాష్ట్ర కార్యాచరణ సమితి ప్రతినిధులు ఇక్కడ యీ నిరాహారదీక్ష జరుపు తున్నారు.

ఈ నిరాహారదీక్ష సచివాలయం తంతితపాలాలు ఆడిట్ కార్యాలయం ప్రధాన తపాలా కార్యాలయం సికింద్రాబాద్‌లో వున్న టెలిఫోన్ ఎక్స్ఛేంజింవద్ద జరుగు తున్నది. ఇందుకోసం యీ నాలుగు కార్యాలయాల వద్ద ప్రత్యేక నిరాహారదీక్ష శిబిరాలు ఏర్పాటయినాయి

ఈ మూడు రోజులపాటు నగరంలో ప్రదర్శనలు పూరేగింపులు జరుగుతాయని కార్యాచరణ సమితి ప్రతినిధి ఒకరు తెలియచేశారు

17వ తేదీన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులంతాకలసి ఒక పూరేగింపుగా ముఖ్యమంత్రి నివాసంవద్దకు వెళ్ళి వినతి పత్రాన్ని సమర్పించగలరని కూడా ఆయన చెప్పారు.

పారిస్ చర్చల ప్రతిష్టంభన

బాధ్యతి అమెరికా దేని హనోయ్ ఆరోపణ

టోక్యో, అక్టోబర్ 14 : వియత్నాం యుద్ధాన్ని కొనసాగిస్తున్నందుకు పారిస్ శాంతి చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినందుకు కూడా అమెరికాయే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఉత్తర వియత్నాం నేడు హెచ్చరించింది.

అంతేకాదు అధ్యక్షుడు జాన్సన్‌ను, అధ్యక్ష పదవికి పోటీ చేస్తూవున్న హంఫ్రీక్సన్‌లను కూడా వియత్నాం పోరాన్ని పొడిగించే పేరణ చేస్తున్నారని వియత్నాంపై పారిస్ చర్చలను శాంతియుతంగా కొనసాగ నివ్వటం లేదని హనోయ్ ఆరోపించింది.

ఈ ఆరోపణలన్నీ ఉత్తర వియత్నాం పార్టీ పత్రికలో ఒక ఉన్నతాధికారి వ్యాసం చేశారు.

—:o:—

గుంటూరు జిల్లా కాంగ్రెసు

అధ్యక్షులుగా శ్రీ నూతలపాటి జోసెఫ్ ఎన్నిక

గుంటూరు, అక్టోబర్ 14 : గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ నూతలపాటి జోసెఫ్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నేడు జరిగిన జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ దాసరి పెదమాళ్లు ఈ ఎన్నిక నిర్వహించారు.

శ్రీ జోసెఫ్ పేరును శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ తురుబందుల నాగేశ్వరరావు బలపరిచారు.

మరి ఎవ్వరు పేరు ప్రతిపాదించబడనందున శ్రీ జోసెఫ్ ఎన్నికైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు.

జిల్లా కాంగ్రెసుకు నూతన కార్య వర్గాన్ని ఏర్పాటుచేసే అధికారాన్ని అధ్యక్షునకుయిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

ఆస్ట్రేలియాలో తీవ్ర భూకంపం

పెర్త్ నగర ప్రాంతంలో విపరీతంగా నష్టం

పెర్త్, అక్టోబరు 14 :

పెర్త్ ఆస్ట్రేలియా పరిసరాలలో విస్తృతప్రాంతంలో నేటి ఉదయం తీవ్ర భూకంపం సంభవించి భవనాలకు భవనాలు నేలమట్టమైనవి.

జననష్టం ఎంత సంభవించినదీ ఇంకా వివరాలు అందలేదు. ఒక హోటల్ పైకప్పు కూలి పోయింది. పెర్త్ పోలీసులు కొన్ని ఏరియాలోకి ఎవరూ వెళ్ళకుండా కాపలా కాస్తున్నారు.

విద్యుత్ సర్వీసులకు కూడా విచ్ఛిత్తి ఏర్పడింది. సుమారు 20 సెకండ్లు భూమి కంపించింది. ప్రజలు గందరగోళంలో ఇండ్ల లోపలినుంచి వచ్చి వీధులలోకి పరుగెత్తారు.

పెర్త్‌కు తూర్పుగా 90 మైళ్ల దూరంలో ఉన్న మెకెరింగ్ వద్ద 100 ఇండ్లలో దాదాపు అన్ని నేలమట్టమైనవి. 16 మంది గాయపడ్డారని ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ఏకకటించింది.

సుమత్రాప్రాంతంలో భూకంపం

బర్కిలి, అక్టోబర్ 14 : భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 8—45 గంటలకు కాలిఫోర్నియాలోని బర్కిలీకి నైరుతి దిశగా 13,679 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించినట్టు కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ భూగోళ పరిశోధనాగారం రికార్డు చేసింది.

దక్షిణాసియాలో బహుశా సముద్ర ప్రాంతంలో ఈ భూకంపం సంభవించినట్టు భావిస్తున్నారు. అక్కడ జనసాంద్రత గల ప్రాంతంలో నష్టం సంభవించి ఉండవచ్చు.

సెనెడెనోలోని పరిశోధనా కార్యాలయం అధికారి ఒకరు ఆసియా కోస్తాకు సమీపంలో హిందూ మహాసముద్ర ప్రాంతంలో భూకంపం సంభవించి ఉండవచ్చునని తెలిపారు.

—:o:—

ధోరాజీలో భూకంపం

రాజకోట, అక్టోబర్ 14 : ఇక్కడకు 56 మైళ్ల దూరంలో ఉన్న ధోరాజి పట్టణంలో నిన్న నాలుగు సార్లు స్వల్ప పౌనఃపున్యతలో భూకంపాలు సంభవించినవి.

నిన్నమధ్యాహ్నం ప్రథమపర్యాయం భూకంపం సంభవించింది. తర్వాత రాత్రి 10—30 గంటలలోపు వరుసగా మరి మూడు భూప్రకంపనలు సంభవించినవి.

ఇంత వరకు అస్తినష్టం కాని, ప్రాణనష్టం కాని సంభవించినట్టు వార్తలు ఏవీరాలేదు.

—:o:—

లండన్, అక్టోబరు 14 : బ్రిటిష్ "జలాంతర్గామి విధ్వంసక యుద్ధ నౌక" డంకన్‌కు వోర్క్కు ద్వీపం దగ్గరగా, రష్యా యుద్ధ నౌకలపై హోకన్సు వేసి ఉండమన్న ఆదేశాలు జారీ అయినాయి. ఈ ద్వీపం దగ్గర ఉన్న మూడు రష్యన్ యుద్ధ నౌకలలోను ఒక రాకెట్ వాహక నౌకకూడా ఉన్నది.

కిరసనాయిల్ సప్లయ్ బంద్

గౌహతి కర్మాగారంలో యంత్రాలలోప లితం

గౌహతి, అక్టోబరు 14: గౌహతి నూనె శుద్ధి కర్మాగారంలో యంత్ర సంబంధమైన పెద్దలోపం ఏర్పడడంతో అక్కడ కిరసనాయిలు ఉత్పత్తి ఆగిపోయింది.

ఈ లోపాన్ని గురించి కర్మాగారం అధికారులనుంచి ఎలాంటి వివరాలు తెలియలేదు. అధికారయుతంగా కూడా ఎలాంటి ప్రకటనా జరుగలేదు.

కర్మాగారంనుంచి వర్తకులకు కిరసనాయిలును సప్లయి చేయడాన్ని అక్టోబర్ 3వ ఆదివేశారు. సప్లయి ఎప్పుడు పునఃప్రారంభమవుతుందో తెలియ లేదు.

—:o:—

లండన్‌లో పెద్ద అగ్ని ప్రమాదం

యుద్ధ వస్తు ప్రదర్శనశాలకు విశేష నష్టం

లండన్, అక్టోబరు 14 : బ్రిటన్ యుద్ధ వస్తు ప్రదర్శనశాల భవనం పై అంతస్తులో నేడు పెద్ద అగ్నిప్రమాదం సంభవించి రెండు ప్రపంచ యుద్ధాలకు చెందిన అమూల్యమైన అవశేషాలు ధ్వంసమైనట్టు భయపడు తున్నారు.

ఒక టైమ్ బాంబు ప్రేలుడు వల్ల ఈ మంటలేర్పడినట్టు వార్తలు వచ్చినవని, తాము దర్యాప్తు జరుపు తున్నామని పోలీసులు అన్నారు.

ఆకస్మికంగా పెద్దమొత్తంలో వచ్చిన వస్తు ప్రదర్శనశాల నలు వైపులా మంటలు ఒక్కసారిగా చెలరేగినవని అక్కడి ఉద్యోగి ఒకరు చెప్పారు. అది పెట్రోల్ బాంబులని పోలీసులు అనుకుంటున్నారని ఆయన చెప్పారు.

పందలాదిమంది అగ్నిమాపకదళం బృందం మంటల నార్పేందుకు తీవ్రంగా పోరాడారు

మన్నూరు ఎంత జరిగినదీ ఇంకా తెలియలేదు. ఒక కిటికీ పగిలి వుండడం కనపడడంతో, ఇది దోపిడి కాండగా అనుమానిస్తున్నారు.

చేతివస్తువుల అమ్మకం పెంపుదలకు చర్యలు

హస్తకళల వారోత్సవం ప్రారంభిస్తూ రాష్ట్రమంత్రి బి. వి. గురుమూర్తి వివరణ

హైదరాబాదు, అక్టోబర్ 14 : అఖిల భారత హస్త కళల తొమ్మిదవ వారోత్సవాలకు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

దేశ ఆర్థిక వ్యవస్థలోను, చాలా మందికి ఉపాధి అవకాశాలను, ఎగుమతికి విభిన్న వస్తువులను సమకూర్చడంలోను హస్తకళలు, కుటీర పరిశ్రమల పాత్రను ప్రస్తుతం చేయడం ఈ ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

చేతి వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు మొదలైనవి ఉత్సవాలలో ప్రధానాంశాలుగా ఉంటాయి. కళా సమన్వితమైన చేనేత వస్త్రాలతో సహా అన్ని రకాల చేతి వస్తువుల అమ్మకాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా పదిశాతం రిబేటు యివ్వబడుతుంది.

చేతి వస్తువుల ప్రత్యేక ప్రదర్శనకు కూడా మంత్రి శ్రీ గురుమూర్తి నేడు ప్రారంభోత్సవం చేశారు.

బిద్రీ వస్తువులు, నిర్మల్ వస్తువుల వంటి పెక్కు రకాల చేతివస్తువులు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నవని, యివి యిప్పటికే విదేశీ విపణులను ఆకర్షించినవని మంత్రి శ్రీ గురుమూర్తి పేర్కొన్నారు. ఈ వస్తువుల గిరాకీ పెరుగుతుందని హామీ ఉండడంవల్ల, ఉత్పత్తి రేగాన్ని కాపాడే నిరంతర కృషి అవసరం కూడా పెరుగుతుందని ఆయన చెప్పారు.

పెరుగుతున్న విదేశీ మార్కెట్ల భవిష్యత్తు అవకాశాలను తీర్చడానికి, దేశంలో విస్తృత తరంగ దుకాణాలను తెరవడం ద్వారా మరింత సందిక్షి ఈ వస్తువులు సప్లయి చేయడానికి, మార్కెటింగ్ సంస్థలను బహువిధంగా సవరించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు.

సికింద్రాబాద్ ఎంపోరియం కూడా త్వరలో తెరవబడుతుందన్నారు.

గడచిన కొద్ది సంవత్సరాలలో హస్తకళా కారులపరిస్థితి 'ఉచ్చితంగా' మెరుగు పడిందని ఆయన చెప్పారు. నిర్మల్ శ్రామికులకు గత ఏడాది నుంచి ప్రత్యేక కరువుభత్యం సంజూరైందన్నారు. దేశం నుంచి ఎగుమతి అయ్యేచేతి వస్తువులలో ఆంధ్ర వస్తువుల విలువ 50 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ అబిద్ హుస్సేన్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరాలలో తమ శాఖ తీవ్రమైన అమ్మకాల ఉద్యమం ప్రారంభించ గలదని తెలిపారు.

—:o:—

ఫతేసింగ్ కు గుండెపోటు

మధురయి, అక్టోబరు 14: ఇక్కడకు కొద్దిమైళ్ళ దూరంలోఉన్న ధల్లాన్ గ్రామంలో అకాలీదల్ అధ్యక్షుడు సంత్ ఫతేసింగ్‌కు రెండుసార్లు గతరాత్రి గుండెపోటు వచ్చింది. సరాలుకూడా పనిచేయలేదు. వెంటనే వైద్య సముదాయం ఏర్పాటు చేశారు.

బొకారో ఉక్కుఫ్యాక్టరీ ప్రథమ దశ

1971 అక్షరుకు ఉత్పత్తి ప్రారంభం కాగలదని అధికార వర్గాల వెల్లడి

(ఆంధ్రపత్రిక' ప్రతినిధి) న్యూఢిల్లీ, అక్టోబరు 14:

520 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడుతున్న బొకారో ఉక్కు కర్మాగారం ప్రథమదశ 1971 అక్షరుకు పని ప్రారంభించగలదని అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

మొదటి కొలిమి, నేలబొగ్గుతో పనిచేసే ఎండు పొయ్యిలు, ఉప ఉత్పత్తుల కర్మాగారం 1970 సెప్టెంబరు నాటికి సిద్ధమవుతాయి.

కర్మాగారం ఖర్చు తగ్గింపు మార్గాలను అన్వేషించవలసిందని భారత్ చేసిన సూచనకు రష్యా సుముఖత వ్యక్తం చేయలేదు.

కర్మాగారానికి అవసరమైన స్థలం పరిమితిని మరికొంత తగ్గించడం వీలుపడుతుందేమో పరిశీలించడానికి ప్రభుత్వం ఇటీవల ఒక సంఘాన్ని నియమించింది.

ఈ ఫ్యాక్టరీకి అవసరమైన అంగబలం, సిబ్బంది శిక్షణ పథకం, సిబ్బందికి గృహనిర్మాణంలో పాడుపు సాధనలూడా ఈ సంఘం పరిశీలనాంశాలలో ఉన్నవి.

ఈ నెలాఖరుకుగాని, వచ్చే నెలారంభంలోగాని ఈ సంఘం తన నివేదిక సమర్పించగలదని భావించబడుతున్నది.

1968 జూలై వరకు 4 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఈ ఫ్యాక్టరీ కోసం సుమారు 24 వేల ఎకరాల స్థలం సంపాదించడం జరిగింది.

మొదటి దశలో కర్మాగారంలో పనిచేయదానికి సుమారు 13 వేలమంది ఉద్యోగులు అవసరమని చెప్పబడుతున్నది.

50 కోట్ల రూపాయలు ఖర్చుతో ఫ్యాక్టరీని పరిసరాలలో పనికి వాడు నిర్మాణం జరుగుతున్నదని, ఇంతవరకు 4300 గృహాలు, కొన్ని తాత్కాలిక పనికి గృహాలు, కార్మికులకు పాకలు నిర్మింపబడ్డాయి.

మరొక 3200 గృహాల నిర్మాణం ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ ఫ్యాక్టరీ కోసం 110 కోట్ల రూపాయలు కేటాయించారు.

కోడూరు ఉపఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. శ్రీరాములు విజయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 14 కడప జిల్లాలోని కోడూరు నియోజకవర్గంనుంచి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. శ్రీరాములు ముగ్గురు ప్రత్యర్థులను ఓడించి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు

శ్రీ శ్రీరాములుకు 23641 వోట్లు రాగా, స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎస్ వెంకట సుబ్బయ్యకు 19110 వోట్లు, ఇండిపెండెంట్లు శ్రీ వై. పెంచలయ్యకు 2443, శ్రీ ఎస్. వెంకటయ్యకు 1081 వోట్లు వచ్చాయి.

స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఎస్ పెంచలయ్య మృతి కారణంగా ఈ ఉప ఎన్నిక జరిగింది మొత్తం పోలయిన వోట్లు 48073 చెల్లని వోట్లు 1798.

—:o:—

సెర్నిక్ మాస్కో ఆగమనం

మాస్కో, అక్టోబరు 14 చెకోస్లొవాకియానుంచి సోవియట్ సేనల ఉపసంహరణకు సంబంధించిన ఎరతులను గురించి చర్చించేందుకు చెక్ ప్రధానమంత్రి వోల్డిచ్ సెర్నిక్ నేడిక్కడకు వచ్చారు

మాస్కో విమానాశ్రయం వద్ద ఆయనకు రష్యా ప్రధాని కోసిగిన్ నాయకత్వానగల ప్రతినిధివర్గం స్వాగతం చెప్పింది

చెకోస్లొవాకియా, సోవియట్ యూనియన్‌ల మధ్య కుదిరిన మాస్కో ఒప్పందం ఫలితాలకు సంబంధించిన కొన్ని సమస్యలపై చర్చలు జరిపేందుకు సెర్నిక్ రష్యాకు వెళ్ళారని ప్రాగ్ రేడియో తెలిపింది.

ఆక్రమిత సేనలలో ఎక్కువ భాగం ఉపసంహరించబడిన తర్వాత కొంత సేపు ప్రాగ్‌లో వుండడం చట్టబద్ధంచేసే ఒప్పందంపై శ్రీ సెర్నిక్ సంతకం చేసేది లేదీ ఈ రేడియో ప్రకటన తెలుపలేదు.

చెక్‌భూభాగంలో రష్యా సేనలను యింకా ఉపసంహరించకుండా కొనసాగిస్తారని, ప్రాగ్ నాయకత్వంలో మాస్కాను సమర్థించే కమ్యూనిస్టులు కొనసాగేట్టు చేయడానికి ఇది ప్రయత్నంగా కనపడు చున్నదని చెకోస్లొవాకియానిన్న రాత్రి రష్యాకు తెలియజేసింది

మొయినుద్దౌలా క్రికెట్

కోల్ట్స్ జట్టుచే 7 కి 191 పరుగులు

హైదరాబాద్, అక్టోబర్ 14 ఇక్కడ జరుగుతున్న మొయినుద్దౌలా క్రికెట్ సెమీ ఫైనల్స్‌లో నేడు రెండవ రోజున ఆట ముగిసే వేళకు వజీర్‌సుల్తాన్ కోల్ట్స్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు నష్టానికి 191 పరుగులు మాత్రం చేయగలిగింది. అంతకుముందు స్టేట్ బ్యాంకు జట్టు 7 వికెట్లనష్టానికి 468 పరుగులుచేసి మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది.

పుష్కరయాత్రికుల వింత అనుభవాలు

కృష్ణాపుష్కరం మూడవరోజు విశేషాలు

విజయవాడ అక్టోబర్ 14 కృష్ణాపుష్కర యాత్రికుల సంఖ్య ఎంతలో రోజు రోజుకూ ఎక్కువై పోతోంది. రోడ్ల మీద రద్దీ కూడా ఎక్కువై పోయింది. దొంగతనాలు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయి. మొత్తం మీద యీ రోజు అన్ని రేవులలోను రెండున్నర లక్షల మందైనా స్నానాలు చేసి ఉంటారు.

అయితే ఒక రేవు వద్ద స్నానాలుచేసే వారి సంఖ్య నిన్నటికన్నా బాగా పెరిగింది. మలకపల్లి రేవులో నిన్నటికన్నా చాలా తగ్గింది. మూడవ రేవులో యథాతథంగా ఉంది.

నిన్న దాదాపు 1 లక్ష మంది స్నానాలుచేసిన క్రొత్తరేవు 'దుర్గా' రేవులో యీ రోజు ముప్పై నలభైవేలకన్నా స్నానాలు చేసి ఉండవని అంచనా వేయబడింది. మొదటి రోజు యీ రేవులో స్నానం చేసిన వారిసంఖ్య 30 వేలు అని అంచనావేయబడింది. పరి నిన్నటికన్నా అంత ఎక్కువ మంది స్నానం చేయటానికి కారణం నిన్న ఆదివారం కాబట్టి అని తేల్చారు. అంటే యీ రేవు ఉద్యోగస్తులు స్నానం చేసే రేవుగా కనిపిస్తోంది. అతి ముఖ్య ప్రముఖుల స్నానం చేసేది యిక్కడే. ఈ రోజు యిక్కడ స్నానం చేసిన వారిలో అవినీతి నిర్మూలన శాఖ డైరెక్టరున్నారు.

కృష్ణలంకలోనిబంగారురేవులో యీమూడు రోజులు స్నానాలు చేసిన వారి సంఖ్య ఒక్కమాదిరిగానే ఉంది. కాబట్టి అది స్థానిక రేవుగానే పరిగణన పొందుతోంది.

ఇక పుష్కరం రేవు విషయం అన్నిటికన్నా విశాలమైన రేవు. క్రితం పుష్కరాలలో తయారైన రేవు. అందువల్ల అన్ని రకాల యాత్రికులు అక్కడే స్నానాలు చేస్తారు. అందవల్ల అక్కడే ఎక్కువ రద్దీ.

బందోబస్తు

ఈ రేవుల వద్ద యీ రోజు బందోబస్తు మరీ పకడ్‌బంద్ చేశారు. రేవు పాడవున స్నానాలకు పోయేదార్లు, శ్రాద్ధాలు పెట్టుకొనేదార్లు కొబ్బరి కాయలు పండ్లు, కుంకుమమొదలైనవి అమ్మే వాటికి వేరేదార్లు బొంగులతో దట్లుగా కట్టారు. అందువల్ల స్నానాలు ఇంకా క్రమ బద్ధంగా ఒరిగాయి. ఈ కట్టుబాట్లు లేనందున నిన్న బాగా రద్దీగా కనిపించింది. ఈ రోజు యీ కట్టుబాట్లు ఫలితంగా జనం ఎక్కువయినా రద్దీ అంతగా లేదు.

సంస్థల కుంకుమకొట్లు

కృష్ణా పుష్కరం రేవు వద్ద కొబ్బరికాయలు అరటిపండ్లు, కుంకుమ చేటలు అమ్మేడుదాణాలు సుమారు రెండు వందల దాకా ఉన్నాయి. వీరందరు యీ పవిత్రమైన రోజులు అమ్ముకొన్నందుకుగాను 36రూపాయలుచెల్లించాలట. ముందుగానే 15 రూపాయలు కట్టించుకున్నారు. ఈ పద్ధతిని కాక వేరే నిన్నటి రోజు

మిగతా 4 వ పేజీలో

'రోదసి'లో "సుప్రభాతం" : అపోలో-7లో విచిత్రానుభూతి

రోదసీ పరిశోధనా కేంద్రం (హ్యూస్టన్): అక్టోబరు 14: అపోలో—7లో భూప్రదక్షిణం చేస్తూవున్న రోదసీ యాత్రికులకు అంతరిక్షంలో 'సుప్రభాతం'లాంటి శ్రావ్యమయిన సంగీత ధ్వనులు తెల్లారగట్ల వినవస్తున్నట్లు తెలుస్తోంది.

అజ్ఞాత ప్రాంతాలనుంచి వినవచ్చే యీ సంగీత ధ్వనులు, శాస్త్రంలో కనుగొనబడే పరుపులు యివి రోదసీ యాత్రికులను లుబ్ధుంచి పెడుతున్నాయి. తతిమ్మా కార్యక్రమం నవ్యంగానే వున్నట్లు వార్తలు వస్తున్నాయి. 28వ పరి క్షణ్యలో పరిభ్రమణం చేస్తూవున్న యీ రోదసీ త్రయానికి సరిగ్గా మొదట వినవచ్చిన చోటనే చాలా కీచు గొంతుకలో శ్రావ్యమైన ధ్వనులు వినవస్తున్నాయని రెండవ దఫా విలియమ్స్ పోగ్ భూమికి వార్తలు సంపించాడు.

దక్షిణ అట్లాంటిక్ సముద్రం మీదుగా రోదసీ నవుకు ప్రయాణం చేస్తున్నప్పుడే యీ వింత సంగీతం వినవస్తున్నదని వారు కనుగొన్నారు. ఎక్కడనుంచో తెలియదు.

ఇవి కూడ తెల్లవారుఝామున వినవస్తున్నాయి. ఈ వేకువ సంగీతం ఎక్కట్నించో తెలియదు. దీనితో పాటు "ఆనుపత్రి భీమా" ప్రకటన కూడా వీలగా వినవస్తోందట.

శ్రీ ఐస్లే రాత్రి జాగరం చేస్తూవుండగా, తతిమ్మా యిద్దరు షీర్, కన్నింగ్‌హోమ్‌లు నిద్రపోయారట. నిద్రపోయే సందులో మాత్రం కాలాన్ని వెయ్యి పెట్టుకుంటికి వీలులేకుండా అవి కదులాడుతున్నాయని శ్రీ షీర్ తెలియ జేశారు. ఈ అపోలో—7 ప్రయోగం ముగ్గురుందు యింకా పెద్ద ప్రయత్నాలకు, ప్రయోగాలకు మార్గం కాగలదని అమెరికా శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

పుష్కర యాత్రికుల సౌకర్యార్థం
విజయవాడ ... శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెస్‌లో
నేటి నుండి 24_10_68 వరకు
ప్రతి రోజూ 5 ఆటలు
పెళ్లిరోజు
ఉ. గం. 9—00, మ. 2—00, సా. 6—00, రా. 10—00,
అర్ధరాత్రి 1_30.

సమితికి భారత్, గయానాల మద్దతు

శాంతి రక్షణకు ప్రపంచ సంస్థ అవసరమని ఇందిరాగాంధీ, బర్న్‌హామ్‌ల ప్రకటన

జార్జిటౌన్, అక్టోబర్ 14.

భారత్, గయానాలు ఐక్యరాజ్యసమితికి తమ మద్దతును ప్రకటించాయి. ప్రపంచశాంతి పరిరక్షణకు అంతర్జాతీయ సహకారం అభివృద్ధికి ప్రపంచ సంస్థను బలపరచాల్సిన తమ ఆకాంక్షను ఆ రెండు దేశాలు వ్యక్తంచేశాయి.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, గయానా ప్రధాని పర్సీవాల్ బర్న్‌హామ్‌లు నిన్న రెండు గంటలపాటు చర్చలు జరిపిన అనంతరం వెలువరించిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాలను పేర్కొన్నారు :

రక్షణ మిషన్ ప్రపంచ సమస్యల పరిష్కారానికి బలం ప్రయోగానికి దిగడాన్ని వారు నిరసించారు అన్ని రకాల వలస రాజ్యాన్నీ నిర్మూలించడానికి జాతి అధిపత్య సిద్ధాంతాలను నిర్మూలించడానికి కృషి చేయాలని వారు అంగీకరించారు

సాంత ఆంతరంగిక, విదేశాంగ విధానాలను నిర్ణయించుకొనే హక్కు అన్ని దేశాలకు ఉన్నదని వారు గుర్తించారు. అందరకూ సమాన హక్కులు కల్పించే సాంఘిక, ఆర్థిక న్యాయం సూత్రాలపట్ల తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు.

వర్ధమాన దేశాలకు, సంపన్న దేశాలకు మధ్య నానాటికీ తీవ్ర మవుతున్న వ్యత్యాసం పట్ల వారు ఆందోళన వెలిబుచ్చుతూ న్యూఢిల్లీలో జరిగిన సమితి వాణిజ్యమహాసభ రూపొందించిన సూత్రాల ప్రాతిపదికపై ప్రపంచ వాణిజ్యాన్ని పోరుబద్ధం చేయవలసిన అవశ్యకత ఉన్నదని పేర్కొన్నారు.

ఉభయ దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను పటిష్టం చేసుకోవాలన్న కృత నిశ్చయాన్ని వారు ప్రకటించారు. సైన్సు సాంకేతిక, పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో తమ పరిజ్ఞానాన్ని గయానాకు అంద జేయడానికి భారత్ సిద్ధంగా ఉన్నదని శ్రీమతి గాంధి శ్రీ బర్న్‌హాంకు తెలిపారు.

భారత్ పర్యటనకు రావలసిందిగా శ్రీ బర్న్‌హాంను ఆమె ఆహ్వానించారు.

పాకిస్తాన్, చైనాలతో తమ దేశం సంబంధాలు త్వరలోనే మామూలు స్థితికి రాగలవని తాను గట్టిగా ఆశిస్తున్నానని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

దక్షిణ ఆఫ్రికా ఎర్రటన ముగించుకొని న్యూయార్క్‌కు బయల్దేరి వెళ్లే ముందు ఈ పత్రికా గోష్ఠి జరిపారు. అహింస సిద్ధాంతం పట్ల భారత్‌కు గల విశ్వాసం దృష్ట్యా, వివాదాలను శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాల్సి భారత్ అభిప్రాయం దృష్ట్యా తాను పై విధంగా జరుగ గలదని ఆశిస్తున్నానని ఆమె అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, వ్యవస్థీయ లాల్‌బహదూర్‌శాస్త్రి కుదుర్చుకొన్న తాష్కెంట్ ఒప్పందాన్ని గురించి ఆమె ప్రస్తావించారు.

చైనాను గురించి మాట్లాడుతూ, సమితిలో పెకింగ్ ప్రవేశాన్ని తమ ప్రభుత్వం బలపరచ గలదని ప్రధాని పునరుద్ఘాటించారు.

సమితి సర్వ ప్రతినిధి సభలో కూడా ఈ విషయాలను శ్రీమతి గాంధి ప్రస్తావించవచ్చు.

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ట్రినిడాడ్, అక్టోబర్ 14 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ట్రినిడాడ్‌లో జరిపిన పర్యటన ఫలితంగా భారత్, ట్రినిడాడ్‌ల మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మార్పిడిలు ఇతోధికం కాగలవని ఇక్కడ ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

ట్రినిడాడ్ ప్రభుత్వం భారత దేశంలో "రెసిడెంట్ మిషన్"ను ఏర్పాటు చేస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు.

ఉభయ దేశాల నాయకులు జరిపిన చర్చలలో వలస నిర్మూలన విధానం పట్ల హర్షం వెలిబుచ్చారని సమితి వాణిజ్య సభా సిఫార్సులను సత్వరమే అమలు జరపవలసి ఉన్నట్లు, భావించారని ప్రకటనలో వివరించారు.

ట్రినిడాడ్, టొబాగోల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ప్రాజెక్టులకు, పథకాలకు సాంకేతిక సహాయం అందజేయడానికి శ్రీమతి ఇందిరాగాంధి సూత్ర ప్రాయంగా అంగీకరించారు.

జార్జిటౌన్, అక్టోబర్ 14 : గయానా ప్రధాని శ్రీ పర్సీవాల్ బర్న్‌హాం మొన్న రాత్రి శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ, వెనుజులాతో తమకు గల సరిహద్దు వివాదం చైనాతో భారత్‌కు గల వివాదంతో పోల్చదగినదని అన్నారు. భారత్ ఎదుర్కొంటున్న బీదరికం, వెనుకబడినతనం, ప్రాదేశిక భద్రత మొదలైన సమస్యలనే తమ దేశం కూడా ఎదుర్కొంటున్నదన్నారు.

ప్రధాని ఇందిరాగాంధి గయానా వాయుకుంటే జరిపిన చర్చల మూలంగాను, బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫలితంగాను భారత్, గయానాల మధ్య పూర్తి సభ్యత ఏర్పడిందని పి. టి. ఐ. విలేఖరి ప్రాస్తున్నారు.

భారత ప్రధాని శ్రీమతిఇందిరాగాంధి లాటిన్ అమెరికా కారిబియన్ దేశాలలో తమ పర్యటనను ముగించుకొని నిన్న మధ్యాహ్నం న్యూయార్క్‌కు బయల్దేరి వెళ్లారు.

ఉస్మానియా స్వర్ణోత్సవాల సందర్భంలో నిజాం కళాశాల పూర్వాల్థుల సమావేశంలో ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి ప్రసంగించారు. వేదికపైన మంత్రి శ్రీ వి. బి. రాజు, శ్రీ కోకా సుబ్బారావు ప్రభృతులు వున్నారు

ఎరువుల సప్లయికి పుష్కలంగా ఏర్పాట్లు

కేంద్ర సహాయ మంత్రి పిండే వివరణ

న్యూఢిలి అక్టోబర్ 14 :

రాబీ సీజనులో రైతులకు ఎరువుల సప్లయికి కేంద్ర ప్రభుత్వం చాలినంతగా ఏర్పాట్లు చేసిందని, ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. పిండే నేడిక్కడ చెప్పారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వ్యవసాయ అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, రాబీకాలంలో ఎరువులు, క్రిమిసంహారక అవుషధాల సప్లయిలో ఇబ్బందులేమీ ఉండరాదని ఆయన అన్నారు.

రైతులకు అవసరమైన ట్రాక్టర్లను ప్రైవేటు ఉత్పత్తిదారులుకూడా ఉత్పత్తి చేయడానికి వీలుగా ప్రభుత్వం ఇటీవల ట్రాక్టర్ల పరిశ్రమకు లైసెన్సింగ్ పద్ధతి ఎత్తివేసినది. ఈ పరిశ్రమకు అవసరమైన నిదేశీమారకం లభించజేయబడుతుందని ఆయన తెలిపారు.

కేంద్ర ఆహార శాఖ ఇటీవల జరిపిన సర్వే ప్రకారం దేశంలో ఏటా 80 నుంచి 90 ట్రాక్టర్ల అవసరమవుతాయని ఆయన చెప్పారు.

రానున్న రాబీకాలంలో అధిక రాబుడి రకాల కార్యక్రమం గురించి సమావేశం చర్చించింది. అధిక రాబుడి కార్యక్రమం 1.43 కోట్ల ఎకరాలలో అమలుజరపాలని నిర్ణయించింది.

దేశంలో వ్యవసాయోత్పత్తి పెంపుదలను కొత్త వ్యూహం ప్రవేశపెట్టడంతో, 1967—68లో జరిపినపంటల కార్యక్రమం ప్రవేశపెట్టబడి 92.5 లక్షల ఎకరాలలో అమలు చేయబడింది. 1968—69లో 1.5 కోట్ల ఎకరాలలో ఈ కార్యక్రమం ప్రవేశపెట్టాలని నిర్ణయించడం జరిగింది.

నాలుగవ పంచవర్ష ప్రణాళికకు 4 కోట్ల ఎకరాల తాత్కాలిక లక్ష్యంగా నిర్ణయించబడింది. ఇందులో నీటిపారుదలగలవి 3 కోట్ల ఎకరాలు, వర్షం తప్పకుండా పడే ప్రాంతాలలో కోటి ఎకరాలు ఉంటాయి.

—:o:—

ప్రధాని ఇందిరాగాంధి న్యూయార్క్ రాక

న్యూయార్క్, అక్టోబర్ 14 : భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గత రాత్రి ఇక్కడకు వచ్చారు. ఆమె నేడు సమితి సర్వ ప్రతినిధి సభలో ప్రసంగిస్తారు.

భారత్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, భారత్ రాయబారి నవాబ్ అలీయవార్‌జంగ్, సమితిలోని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ఇతర భారతీయ అధికారులు ఆమెకు న్యూయార్క్ విమానాశ్రయంలో స్వాగతం యిచ్చారు.

—oo—

మధుసూదన్‌కు వెన్ను పోటు

నిరాహారదీక్ష చేస్తున్న కేంద్ర సిబ్బంది నాయకుడు

న్యూఢిల్లీ, అక్టోబరు 14: నిరాహారదీక్ష చేస్తున్న నల్గురు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో ఒక రైన మధుసూదన్ (సంయుక్త కార్యాచరణ సమితి కార్యదర్శి) దీక్షను ప్రారంభించి నేటికి నాల్గవ రోజు.

తన వెన్నెముకలో నొప్పిగా వుందని ఆయన నేటి ఉదయం చెప్పారు.

మగిలిన ముగ్గురి పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని వైద్యులు చెప్పారు.

శ్రీ బి. డి. జెట్టి ప్రమాణ స్వీకారం

పుదుచ్చేరి, అక్టోబర్14 : పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా శ్రీ బి. డి. జెట్టి నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ ఎస్. ఎం. శీలం స్థానే ఆయన ఈ పదవిలో నియమితులయ్యారు.

రష్యా నుంచి మొహియుద్దీన్ రాక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14 :

తాష్కెంటులో జరిగిన ఆఫ్రో—ఆసియా సౌహార్దత సమావేశాలకు, కవుల సమావేశానికి వెళ్లిన రష్యా నుంచి శాసన మండలి సభ్యుడు శ్రీ ముగ్దుం మొహియుద్దీన్ మొన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, రాష్ట్ర సంస్థ సిబ్బంది సంఘంవారు, పీపుల్స్ యూనియన్ వారు ఆయనకు ఘన స్వాగతం చెప్పారు. విమానాశ్రయంలో ఆయన పై పూలమాలలు సమర్పించారు.

రష్యాలోని మాస్కో సమర్కండ్, బాకూ యూనివర్శిటీలను శ్రీ మొహియుద్దీన్ సందర్శించారు.

—:o:—

అమృతలూరు సమితి

ఎన్నికలు కాంగ్రెస్ వర్గం

తెనాలి, అక్టోబరు 14— అమృతలూరు మండల కాంగ్రెసు పార్టీ సర్వసభ్య సమావేశం జరిగి ఈ క్రింద తెలిపిన వారు రాష్ట్రవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు— శ్రీ బొప్పనమాల సదినారాయణ, ఉపాధ్యక్షులు— శ్రీ తోట రామయ్య, కార్యదర్శి— శ్రీ తాళ్లూరి గురుమూర్తి. పై ఎన్నిక కార్యక్రమాన్ని ఎన్. కోట్యాగి శ్రీ బుర్ర రామచంద్రమూర్తి నిర్వహించారు.

తిరుపతి విశ్వ విద్యాలయం హాస్టల్: రాష్ట్రపతి శంకుస్థాపన

ఖాట్మండూ, అక్టోబరు 14:

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేటి ఉదయం యిక్కడికి మూడుమైళ్ల దూరంలో కీర్తిపూర్ వద్ద తిరుపతి విశ్వవిద్యాలయంలో గాంధీ స్మారక వసతిగృహానికి శంకుస్థాపన చేశారు.

వేలాది మంది విద్యార్థులు, పండితులు, దాతృత్వవేత్తలు, ఉన్నతాధికారులు, ప్రముఖులు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

భారత్ సహాయ సంఘం ద్వారా భారత్ నిర్మించే ఈ వసతిగృహం వేపాల్‌లో వసతి గృహాలన్నింటికన్నా పెద్దది అవుతుంది.

తిరుపతి విశ్వ విద్యాలయం అభివృద్ధికి భారత్ ఈ వరకే 95 లక్షలు రూపాయలు యిచ్చింది. రసాయనశాస్త్ర బ్లాకును, గ్రంథాలయం, విద్యార్థుల వసతిగృహం, సిబ్బంది నివాసాలు, తిరుపతి ఆదర్శ విద్యాలయంకు అదనపుభవనం భారత్ నిర్మించి పెట్టింది.

భారత్ సహకారంతో నిర్మించబడే కొత్త నిర్మాణాలు, సైన్సుబ్లాకు, ఆర్ట్స్‌బ్లాకు, పరిశోధనబ్లాకు, విద్యార్థుల క్లబ్బు, సిబ్బంది వసతి గృహాలు, యితర నిర్మాణాలు వున్నాయి.

విశ్వవిద్యాలయం ఆవరణలోపల నీరు సమకూర్చే ఏర్పాట్లు కూడా భారత సహాయంతో చేయబడుతున్నాయి.

భారత్ ప్రభుత్వం యీ సందర్భంగా కొత్త పథకాలకు అదనంగా 31.5 లక్షల రూపాయలు కేటాయించింది.

తిరుపతి విశ్వవిద్యాలయానికి భారత్ సహాయం, నేపాల్‌కు సహాయం యిచ్చే దేశాల సహాయం అంతటిలోకి ఎక్కువ.

ఇదికాక భారతీయ సంస్కృతి, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి వేలాది నేపాల్ విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయబడ్డాయి. భారతీయ విద్యా సంస్థలకు ప్రైవేటు విద్యార్థులుగా కూడా నేపాల్ విద్యార్థులకు సదుపాయాలు సమకూర్చడం జరుగుతున్నది.

నేటి శంకుస్థాపన సందర్భంగా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ రుద్రరాజ పాండే రాష్ట్రపతికి స్వాగతమిస్తూ, విద్యా నిష్ఠయక పురోగతికి, గాంధేయ తత్వం పెంపుదలకు ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. దేశావసరాలకు తగిన దేశీయమైన విద్యావద్ధతి కావాలని ఆయన కోరుతారని, ఈ ఉద్దేశ్యం కాలపరీక్షకు ఎదురొడ్డి నిలిచిందని శ్రీపాండే అన్నారు.

భారత్‌నుంచి విశ్వ విద్యాలయానికి అభిస్తున్న సహకార, సౌహార్దాలకు శ్రీ పాండే కృతజ్ఞత తెలిపారు. (యు. ఎస్. ఐ.)

—:o:—

గయానాకు భారత్ సహకారం

ప్రధాని బర్న్‌హామ్ ప్రకటన

జార్జిటౌన్, అక్టోబరు 14: భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి - గయానా పర్యటనకుగాను దీర్ఘకాలిక ప్రాముఖ్యాన్ని గురించి గయానా ప్రధాని పర్సీవాల్ బర్న్‌హామ్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, రెండు దేశాల మధ్యగల ఆశయాలు, ప్రయోజనాలు ఒకటేనని ఈ పర్యటన విశదీకరిస్తున్నదన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి పర్యటనలో పాల్గొన్న భారతీయ విలేకరులలో శ్రీ బర్న్‌హామ్ ముచ్చటిస్తూ, భారతప్రధాని పర్యటన ఉభయదేశాల మధ్య సన్నిహిత సహకారానికి దారితీయాలన్నారు. ఖనుపరిశ్రమలను నెలకొల్పడంలోను, ప్రత్యేక రంగాలలో శిక్షణ యివ్వడంలోను గయానాకు భారత్ చేస్తున్న సహకారాన్ని గురించి ఆయన ముఖ్యంగా హర్షించారు.

విజ్ఞాన విభాగంలో భారత్ విజయం సాధించినదని అన్నారు.

జాతీయ సమైక్యతా సదస్సు సన్నాహక సంఘం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14 : జాతీయ సమైక్యతపై యువజన విద్యార్థి అధ్యాపక సదస్సు సన్నాహక సంఘం ఆజంపూర్ యువజన సంఘం భవనంలో సమావేశమై, యువజనులు, విద్యార్థులు, అధ్యాపకులు, వీరందరి ద్వారా మత ప్రమేయం లేని ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రాబల్యంలోకి తెచ్చి పెంపొందించుటకుగాను, సదస్సును విస్తృతమైన కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించింది

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి సమావేశానికి ప్రధాన అతిథిగా విచ్చేశారు.

సన్నాహక సంఘం కన్వీనర్‌లు శ్రీ కె. ఎం. ఖాన్, శ్రీ నూర్ అహ్మద్ కార్యకలాపాలగురించిన వివరాలను తెలియ చేశారు.

నగర యువజన కాంగ్రెసు కార్యదర్శి మ్యునిసిపల్ కార్పొరేటర్ అయిన శ్రీ ఎం. వి. షుకూర్ కూడా ప్రసంగించారు.

ఈ సన్నాహక సంఘ తదుపరి సమావేశం అక్టోబరు 27న జరుగుతుంది.

—:o:—

కొత్తగూడెం, అక్టోబరు 14— మధిర పంచాయితీ సమితి అభ్యర్థులు శ్రీ ప్రతాపరెడ్డి యిటీవల గంగారం గ్రామం హరిజనులకోసం 104 యిళ్ల స్థలాలను కేటాయించారు.

ఆ స్థలం నిలువ చేయ [illegible] సంస్థేమ నిధి నుండి వారికి కేటాయించారు.

ఖమ్మం జిల్లాకు తులారం ప్రాజెక్టు

—పరిశీలనకు గవర్నరు హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 14: ఖమ్మం జిల్లాలో తులారం చిన్నతరహా ఇరిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరించవలసిన సహకారాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని రాష్ట్ర గవర్నర్ శ్రీ భగవాన్‌దాస్ దేశాయ్ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

తులారం ప్రాజెక్టు రైతు సంఘం తరఫున తమకు సమర్పించిన వినతి పత్రానికి శ్రీ దేశాయ్ నేడు సమాధానం చెప్పారు.

విడుదలయిన సంవత్సరాలు కితం కాకతీయ రాజులు ఆ ప్రాజెక్టును నిర్మించారని అది శిథిలమైందని దానిని పునరుద్ధరించవలసిన అవశ్యకతను పరిశీలించవలసిందని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వం ప్రాజెక్టు పునరుద్ధరణకు వినియోగించిన లక్షల 55 వేల పంజారు పోసింది అయితే ఇంతవరకు ఆ ప్రాజెక్టు కార్యక్రమాన్ని చేబూనడం జరుగలేదు.

—:o:—

ప్రజా ప్రతినిధి సభ ప్రాధాన్యం

సంజీవరెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 14 : ప్రజాస్వామ్యంలో అత్యున్నతమయ్యేది ప్రజాప్రతినిధి సభగాని, సభావతారాలు. తప్పు ఎవరు చేసినప్పటికీ అత్యున్నత న్యాయ స్థానం చెప్పి నప్పుడు సవరించుకోవలసిందేనని లోకసభాపతి డాక్టర్ నీలం సంజీవరెడ్డి మొన్న హామయత్ నగర్‌లోని తమ జనతా ప్రతినిధులతో సూచాయగా చెప్పారు. శ్రీ సంజీవరెడ్డి వేట పియంత్రం బెంగుళూరు నుంచి ఇక్కడకు విమానంలో వచ్చారు.

తరువాతనంతపురంలో జరిగినసభాపతులసభకు 250 మంది దాకా ప్రతినిధులు వచ్చారు. ప్రజా ప్రతినిధులు ఏలా పనిచేస్తున్నదీ పక్కాగా సమీక్షించడం జరిగిందని సభ చాలా ఉపయోగకరం అయిందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి రేపు ఢిల్లీకి వెడుతున్నారు. అక్టోబర్ 18న జరుగబోయే జాతీయ దీపావళి పర్యవేక్షణకు పార్లమెంటరీ సంఘ సమావేశాలకు హాజరు కావడానికి వెడుతున్నారు నవంబర్ 5కు తిరిగి వస్తారు. ఆంధ్రప్రదేశ్ సభాపతి శ్రీ బి. రాజమల్లారెడ్డికి తోడు కొందరు యితర రాష్ట్రాలవారు కూడా ఈ సమావేశాలకు హాజరవుతున్నారని సభాపతి చెప్పారు.

—:o:—

శ్రీ జి. లచ్చన్న

హైదరాబాద్, అక్టోబరు 13 : ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి లచ్చన్న 18 : తేదీన పూరీ ఎక్సుప్రెస్‌లో బయలుదేరి 19 : తేదీన విజయవాడ చేరుతారు. 19 రాత్రికి బాపట్ల చేరి 20, 21 న బాపట్లలో ఉంటారు. 22 ఉదయం కారులో విజయవాడ చేరుతారు. [illegible] యిల్‌లో పలాస [illegible] తారు.

ఆకాశవాణి

అక్టోబర్ 16, బుధవారం

హైదరాబాద్ -

(405.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.45 భక్తిరంజని 7.15 ఎస్. ప్రభాతి 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి.

మ:—11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా మండలి 1.40 చిత్రసీమ.

సా: 5.55 స్థానికప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయం [illegible] సప్తాహం 7.30 చిత్రసీమ 7.45 ప్రసంగం 8.00 రాత్రి 8.30 ఎస్. ఎల్. బాలు 9.45 లలిత సంగీతం 10.40 జనగణమన.

హైదరాబాద్ -

(283 మీ)

మ:—2.00 చిత్రలహరి 2.20 ఎం. ఎస్. బాగ్ 2.50 ఎస్. ఎస్. బాగ్

సా: 8.00 శాస్త్రీయ సంగీత 8.15 ప్రసంగము 8.30 సుగమసంగీత 8.45 జానపదగేయాలు 9.00 చిత్రలహరి 10.00 శాస్త్రీయ సంగీత 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత 6.45 సూక్తిముక్తావళి 6.50 సంభాషణలు.

మ:— 11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.

సా:—5.55 స్థానికప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్యబృందం 6.30 జానపద గేయాలు 6.45 [illegible] 7.15 [illegible] 8.00 [illegible] (వాచక) 8.30 చిత్రతరంగిణి 9.45 లలితసంగీతం 10.00 ఎస్. ఎస్. బాలు సమ్మాణం 10.35 జనగణమన.

మద్రాసు -

(416.7 మీటర్లు)

ఉ:— 6.00వందేమాతరం 6.45 గాత్ర 8.15 పి. సుగుణగాత్రం 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వాద్య సంగీతం 10.30 మధురగీతం.

మ: 11.55 ప్రాంతీయ పియిడిగా 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం.

సా: 5.30 సంగీతపాఠం 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 7.30 కమల తీర్థ: గాత్రం 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

భారీ విద్యుత్ సంస్థలో తొలి రైలు

భారీ జనరేటర్

హైదరాబాద్, అక్టోబరు 14 :రామచంద్రాపురం భారీ విద్యుత్ కర్మాగారంలో తయారైన మొదటి 60 మెగావాట్ల జనరేటర్‌కు 1969 జూన్ నెలలో ఎన్నాల్లో ప్రారంభోత్సవం జరుగుతుంది రామచంద్రాపురం విద్యుత్ కర్మాగారంలో 60 మెగావాట్లు, 110 మెగావాట్లు క్రింద మరో 8 జనరేటర్లు 1970 చివరకు నిర్మింపబడుతాయి.

బొకారో, తాతా సంస్థ, అనేక పంచదార మిల్లులకు టర్బో జెనరేటర్, టర్బో కంప్రెసర్స్, స్టీమ్ టర్బైన్స్‌వంటి భారీ పరికరాల సరఫరాకు తమ సంస్థ ఆర్డర్లు సంపాదించినట్లు సూడా ఈ సంస్థ ప్రతినిధి చెప్పారు

విద్యుత్ పరికరాల సరఫరాకు పోటీటుంటే దేశాలని మధ్యప్రాచ్య, ఆగ్నేయాసియా దేశాల నుండి ఈ సంస్థకు సర్వత్రహానాలు వచ్చాయి అయితే అటువంటి సరఫరాలు చేయేట్టి పరిస్థితిలో ఈ సంస్థ ప్రస్తుతంలేదు ఈ సంస్థ ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఇబ్బంది దేశవాళి ముడి సరుకు తగినంత లేకపోవటమే నని ఆ ప్రతినిధి చెప్పారు (యు ఎస్ ఐ

ఎస్ సి రైలేకు రు 67 37 కోట్లు ఆదాయం

1967—68 ఎరియర్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 14 1967—68లో దక్షిణ మధ్యరైల్వేకు 67 37 కోట్ల రూపాయిల ఆదాయం చ్చింది గత ఏడాది కంటే యీ మొత్తం ఎనిమిదోట్ల రూపాయిలు ఎక్కువ.

అన్ని ఖర్చులు పోయి అర్థాత, సాధారణ రవిన్యూకు డివిడెండ్లు చెల్లించిన తర్వాత 1966—67లో కంటే రెట్టింపు నికర మొత్తం అనగా 3 87 కోట్ల రూపాయిలు మిగిలాయి.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో పొదుపును పాటించవలసి అవసరం దృష్ట్యా రైల్వే తన నిర్మాణ ఖర్చుతో 81 1 శాతం నుంచి 79.97 శాతానికి, ఉద్యోగులను వినియోగించుకోవడంద్వారా తగ్గించిందని దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధి అన్నారు

కేంద్ర ఉద్యోగుల నిరసన వారం

సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్ అక్టోబరు 11 (ఎఐఎ) [illegible] గతీర్చుకునే విధానాలను వెంటనే నిలుపుదల చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహం ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సంఘం కార్యాచరణ సంఘం నిర్ణయించారు [illegible] కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి ఈ పాయంత్రం పేర్కొన్నారు 11 తేదీనుంచి 17 వ తేదీ వరకు నిరసన వారం జరుపుతారు.

హైదరాబాద్‌లో 14 నుంచి నిరాహార దీక్ష ప్రారంభిస్తారు 17 వ తేదీన గవర్నర్ వద్దకు పూరేగింపుగా వెడతారు వినతి పత్రం సమర్పిస్తారు

వ్యక్తి హత్యోద్యమాలకు హరిజనులకు ఒప్పందం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ [illegible] 14 ఖమ్మం జిల్లా పల్లపి గ్రామంలో హరిజనులు, భూస్వాములకు వ్యక్తి కుదిరిందని శ్రీ సంచార్యభవన్ ఎల్లారెడ్డి రాష్ట్రానికి వస్తున్నారు దేవాలయమంత్రి శ్రీ వి. బి. రాజు ప్రతినిధి [illegible] తెలియజేశారు

శ్రీ రజగత [illegible] శాంతి లయలుదేరి పల్లపిపోయారు. అదివారం అభయ పర్యంతం వారిని కలుసుకున్నారు. శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు, శ్రీ జలగం వెంగళరావు ప్రభుత్వ మంత్రులతో ఉన్నారు. హరిజనులు కలిగి పర్యాలవారు పూర్తిగా శాంతి సామరస్యంతో కలగడానికి తీర్మానించుకున్నారని శ్రీ [illegible] అన్నారు. [illegible] శాంతి [illegible]

సుమిమోటో పరిశ్రమలో ఉద్యోగుల ఆందోళన

కొత్తగూడెం, అక్టోబరు 14 సుమిమోటో పరిశ్రమ ఆవరణలో సంఘం సమావేశ మయింది.

స్థానిక సంఘంవారు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సమితి సంచాలకులతో అనేక అభివృద్ధి పనులు [illegible] 22 కోట్ల [illegible] 1968 69 [illegible] కేంద్ర వ్యవసాయ [illegible] 50,000 [illegible] కోరారు.

కొత్తగూడెం, అక్టోబరు 14 ఇక్కడ [illegible] రోడ్డు పక్కన పెట్టిన ఇద్దరు [illegible] ప్రమాదం [illegible] చనిపోయారు.

స్థానిక పోలీసులు [illegible] జరిపి [illegible] వారి తలిదండ్రులకు అప్పగించారు.

తూర్పుగోదావరిలో వ్యవసాయాభివృద్ధి

8 లక్షల ఎకరాలకు ఐ. ఆర్. 8. పైరు

కాకినాడ, అక్టోబరు 14 — తూర్పుగోదావరి జిల్లాలోని 17 సమితులలో 1968 ఖరీఫ్ ఎంట సీజన్‌లో [illegible] ఎం. ఎస్. యూనిట్ పంట రూ. 791200 లు సంపాదించి చేయబడుతుంది. 17633 ఎకరాలలో ఐ. ఆర్. 8 వేశారు. ఇటీవల జరిగిన జిల్లా అభివృద్ధి మండలి సమావేశానికి కలెక్టరు శ్రీ పి. ఎస్ [illegible] అధ్యక్షత వహించారు. అధిక [illegible] యూరియా యిచ్చే పైరులు వేయడం కోసం [illegible] 20 [illegible] రూపాయలు [illegible]

మరో [illegible] పరిశీలనగా [illegible] కోరారు.

అభివృద్ధి పథకాల [illegible] నూతుల పథకానికి 8.5 [illegible] పెద్దాపురం [illegible] నూతుల పథకాలు [illegible] నిధులు [illegible] తెలిపారు.

మైనర్ ఇరిగేషన్ పథకం కింద [illegible] ఆనకట్ట పథకం త్వరితంగా పూర్తి చేయాలన్నారు.

38 కొత్త ఎత్తిపోతలు ఏర్పాటు చేస్తున్నారు, 30 ఎత్తిపోతలు పూర్తి కావస్తున్నాయి ఎత్తిపోతల శాఖ స్పెషల్ డిప్యూటీ డైరక్టరు శ్రీ వి. వెంకటేశ్వరరావు చెప్పారు.

వ్యవసాయిక కార్మిక సంఘాలకు 462 [illegible] కమ్యూనిటీ [illegible] కాకినాడ ఎజెన్సీ [illegible] పేర్కొన్నారు

వర్తమాన సంవత్సరంలో [illegible] యితి ఉత్పత్తి పథకాన్ని [illegible] అమలు [illegible] యితి అధికారి శ్రీ పి. వెంకట్రావు పేర్కొన్నారు.

ఆకాశవాణి

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత 6.45 సూక్తిముక్తావళి 6.50 సంభాషణలు.

మ:— 11.45 ఉన్నత పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.

సా:—5.55 స్థానికప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్యబృందం 6.30 జానపద గేయాలు 6.45 [illegible] 7.15 [illegible] 8.00 [illegible] (వాచక) 8.30 చిత్రతరంగిణి 9.45 లలితసంగీతం 10.00 ఎస్. ఎస్. బాలు సమ్మాణం 10.35 జనగణమన.

మద్రాసు -

(416.7 మీటర్లు)

ఉ:— 6.00వందేమాతరం 6.45 గాత్ర 8.15 పి. సుగుణగాత్రం 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వాద్య సంగీతం 10.30 మధ

థాయ్, భారత్‌ల సంస్కృతి సామ్యం

థాయ్‌లాండ్ రాజగురు వివరణ: విశ్వహిందూ పరిషత్ సభ సమాప్తం

విజయవాడ, అక్టోబరు 14 : "భారత దేశం, థాయ్‌లాండ్ ఒకటే,వేరుకాదు. స్వార్థ పరులవల్ల ఈ రెండు వేరయాయి. దీపావళి, సంక్రాంతి, వాగదేవతా పూజలు అన్ని ఇక్కడి లాగానే జరుగుతాయి. మీరు అక్కడికిరండి రమాణాలు, పద్ధతులు తెలుసుకోండి. పరస్పర సంబంధం ఏర్పరచుకుందాం" అని నిన్న సాయంత్రం థాయ్‌లాండ్‌రాజగురు శ్రీ వామనదేవముని ఆంధ్రప్రాంత విశ్వహిందూ పరిషత్ మహాసభ ముగింపు సమావేశంలో ఉద్బోధించారు.

రెండు రోజులుగా నిర్వహింపబడ్డ ఈ మహాసభ నిన్న సాయంత్రం సమాప్తమయింది. శ్రీనిత్యానందస్వామి (కైలాసఆశ్రమ స్థాపకులు, కాశీవాస్తవ్య) అధ్యక్షత వహించారు. శ్రీ జటావల్లభుల పురుషోత్తం స్వాగతం పలికారు. ఆధిభారత విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ శివశంకర్ అల్టే థాయ్‌లాండ్ రాజగురుకు స్వాగతం పలికి విశ్వ హిందూ పరిషత్ విశిష్టతను వివరించారు.

900 మంది ప్రతినిధులు ఆంధ్ర దేశం నలుమూలలనుండి ఎల్గొన్న ఈ మహాసభ దేదీప్యమానంగ సమావేశంలో శ్రీయుతులు బ్రహ్మచారి విశ్వనాథ్ (బొంబాయిలోని మహామండలేశ్వరులు) సాధు జనాభాయ్, స్వామి భవుమానంద, స్వామి హంసానంద, శ్రీ రామ్ శరన్, కుందుర్తి వెంకట నరసయ్య, ఉమా మహేశ్వర పండిట్ ప్రసంగించారు.

విషయ నిర్ణయ సభా సమావేశంలో శ్రీయుతులు టి లక్ష్మీనారాయణ (కార్యదర్శి) తాడికొండ లింగమూర్తి (విభాగ కార్యదర్శి) భాగవతుల లక్ష్మీనారాయణ (ఖమ్మం), పూడూరి వెంకటరమణమూర్తి (తూర్పు గోదావరి) సంజీవరాయశాస్త్రి (పొద్దుటూరు) వాసా సుబ్రహ్మణ్యశాస్త్రి (అనకాపల్లి), వి రంగాచార్యులు (నల్గొండ), పి కృష్ణమూర్తి (కార్యదర్శి విశ్వ హిందూ పరిషత్, మద్రాసు శాఖ) శంకరశాస్త్రి (దక్షిణ ప్రాంత కార్యదర్శి మొదలగు వారు ప్రసంగించారు

శ్రీ థాయ్‌లాండ్ రాజగురు తమ ప్రసంగంలో థాయ్‌లాండకు స్వర్ణభూమి అని పేరు. దానికి జంబూ ద్వీపమైన భారత దేశానికి చాలా సంబంధం వుంది థాయ్‌లాండ్‌లో బ్రాహ్మణ ధర్మ సనాతన ధర్మం వుంది. ఆశోకుని పూర్వంనుండి కూడా వుంది. రాజ వంశంలో జరిగే ధార్మిక కార్యాలన్నీ ఇక్కడ మాదిరే జరుగుతాయి బుద్ధ ధర్మం ఆక్కడ రాజధర్మం బుద్ధుడు కూడా తనస్వుచేసిన మానవ ధర్మాన్నే ప్రచారం చేశారు. రాజులంటే ప్రజలలోను కణకణంలోను సనాతన ధర్మమే వుంది వాల్మీకి వంశ, గోత్రాలవారు తెలియవు చరిత గ్రంథాలు కొన్ని మాత్రమే వున్నాయి అన్నారు.

థాయ్‌భాషలో చేసిన రాజగురు ప్రసంగాన్ని ఆయన కార్యదర్శి శ్రీ విద్యాధర శుక్లా హిందీలో తర్జుమా చేశారు శ్రీ సంగమేశ్వరశాస్త్రి తెనుగులో అనువాదం చేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ తూములూరి లక్ష్మీనారాయణ గుండన మూర్తులతో కార్యక్రమం ముగిసింది అంతరం హిందువుల పండుగలకు సంబంధించిన ఫిలిం ప్రదర్శన జరిగింది.

ఆళ్లిలపు చౌకబారు వాగ్మయమును, చవక చిత్రములు వేషధారణలు నగ్నచిత్ర సినిమాలు ప్రజాశీలమును భగ్నపరచుటకు సభవారు ఎంతగానో గర్హిస్తున్నారు సెన్సారు బోర్డులు వీటిని ప్రోత్సహిస్తున్నవి ప్రభుత్వము సబ్సిడీలు యిచ్చి ప్రోత్సహించు చున్నది. పౌరాణిక విషయములను కూడా వక్రించి ప్రదర్శించుట జరుగు తున్నది దీనిని అరికట్టవలసినదిగా ప్రభుత్వమును హెచ్చరికచేస్తూ ప్రజలు తగు విధముల ఆందోళన చేయవలసిందిగా ప్రజా సంఘములు, సంస్థలను యీ సభవారు కోరుతున్నారు.

ప్రాంతమందు ధర్మప్రచారమునకు, మార్గదర్శమునకు, మతాంతరీకరులై యున్న వారిని మరల హిందువులుగా చేయుటకు అధ్యాత్మిక ఉన్నతి పెంచుటకు ప్రాంతమందలి సాధు,సంత, పండిత, ప్రభోధక, ధర్మ కర్తృదులతో మార్గదర్శక సమితినొకటేర్పరచుటకు తీర్మానించడమైనది.

ప్రతిమటము, ప్రతి ఆశ్రమమునకు సంస్థరించండి ధర్మప్రచార పందక వెనుకబడియున్న కార్మిక, కర్షక, హరిజన గిరిజనాదులకు ధర్మమును అందించుటకు కార్యకర్తలను నేటాయించి సమిష్టికృషి చేయాలని కోరుచూ సమితివారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రతి ఏడాది నెం రోజంపాటు లేక వారం రోజంపాటు, శిక్షణ తరగతులను నిర్వహించి అందులో హిందూ ధర్మప్రచారకులను తయారు చేయుటకు ప్రాంతస్థాయిలో తర్ఫీదు యివ్వబడునని తీర్మానించబడినది.

రాబోవు సంవత్సరాంతమున వివిధ శాఖలు చేయవలసిన కార్యకలాపములను నిర్ణయిస్తూ తీర్మానించబడినది.

వెనకపడ్డ వర్గాలలో ధార్మిక ప్రచారం

సాధుసంత్ సమ్మేళన నిర్ణయం

విజయవాడ, అక్టోబర్ 14 : గ్రామ గ్రామాన ధార్మిక ప్రబోధము సక్రమంగా జరగడానికి, ధర్మ ప్రచారం అందక వెనకపడి ఉన్న హరిజన, గిరిజనవాడలలో ప్రత్యేకంగా ధర్మ ప్రచారం చేయటానికి, సాధు, సంత్, పండిత, ప్రబోధక, అర్చక, పురోహిత, ధర్మ కర్తాది వర్గాలతో విశ్వ హిందూ పరిషత్ మున్నూరు కార్యకర్తలతో కూడిన సమిష్టి వ్యవస్థ ఏర్పాటుకావాలని కోరుతూ నిన్న ఉదయం ఇక్కడ శ్రీ లక్ష్మీనారాయణ వైశ్య కళ్యాణ మందిరంలో విశ్వ హిందూ పరిషత్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేయబడ్డ సాధు, సంత్, పండిత, ప్రబోధక, గాయక, కీర్తన గాయకుల సమ్మేళనం తీర్మానించింది.

ధర్మ ప్రచారకులకు, ధార్మికరంగాన కృషి చేయు కార్యకర్తలకు అవసరమైన శిక్షణ ఇవ్వటానికి యోజనాబద్ధమైన కృషి జరగాలని మరో తీర్మానంలో పేర్కొన్నారు.

హిందువులనందరిని సమైక్యపరచడానికి వారి మధ్యనున్న సామాన్య సూత్రముల గుర్తింపుచేయు సాహిత్యాన్ని సృష్టించాలని సాహిత్యవేత్తలను అర్థిస్తూ తీర్మానించారు.

ఈ కార్యక్రమాన్ని రూపొందించటానికి శ్రీయుతులు స్వామి రామకృష్ణానంద, ఉమామహేశ్వరపండితులు, శ్రీరామ్‌శరన్‌వారూ ఎరుకలయ్యగార్లతో ఒక ఉపసంఘాన్ని నెలకొల్పి ఇంకా ఇతరులను చేర్చుకోటానికి ఈ సంఘానికి అధికారమిస్తూ తీర్మానించారు.

ఈ సమ్మేళనం ఆంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ నిత్యానందస్వామి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు రామకృష్ణ (సాధు సమాజ కార్యదర్శి), కొల్లాటి కృష్ణమూర్తి, హంస నందస్వామి, విశ్వనాథ్‌బ్రహ్మచారి, సాధుజనాభాయ్, వాగయ్య (హరిజనులు) ప్రసంగించారు.

శ్రీ ఉమామహేశ్వరపండిట్ తమ స్వాగతోపన్యాసంలో "మన సమాజంలో చాలామంది ధార్మిక ప్రచారం అందక క్రైస్తవ, ముస్లిం ప్రభావానికి లేక నాస్తిక, కమ్యూనిస్టు ప్రభావానికో బలి అవుతున్నారని, అన్నారు.

సమ్మేళన అధ్యక్షులు శ్రీ నిత్యానందస్వామి తమ ప్రసంగంలో వాడవాడలా హిందూ పరిషత్ ఆశయాలు, మన మత గ్రంథాల ప్రాముఖ్యాన్ని వివిధగా ప్రచారం చేయాలని ఇతర మతస్థులు మన రాముని కృష్ణుని అవహేళన చేస్తూ దుష్ప్రచారం సాగిస్తుంటే "సెక్యులరిజం" అనే పేరుతో మన ప్రభుత్వం ఉపేక్షించడాన్ని గర్హించారు. విశ్వ హిందూ పరిషత్ ఆయా మతాలవారికి సమాధానమివ్వాలని వారి పత్రికలను తట్టుకొనేందుకు వలసిన కార్యకర్తలను తయారు చేసుకోవాలని ప్రబోధించారు.

సీతానగరంవద్ద పుష్కరస్నానాలు

గుంటూరు, అక్టోబరు 14 : కృష్ణా నదిలో సీతానగరంవద్ద మొన్న పుష్కరం మొదటి రోజున ఏడ్వేలమంది స్నానాలు చేశారు. నిన్న సుమారు 75 వేలమంది వరకు స్నానాలు చేశారు.

స్నాన ఘట్టంలో విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. యాత్రికులకోసం పెద్దవద్ద కుకాయిలను, కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేశారు.

ఆర్. టి. సి. వారు సీతానగరానికి రోజూ 20 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. 250 మంది పోలీసులు, 150 మంది హోంగార్డులు ఉన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు వెన్న ప్రారంభోత్సవం జరిపారు. అసిస్టెంట్ జిల్లా పౌరసంబంధ అధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

జి. టి. రోడ్డునుంచి సీతానగరానికి రోడ్డు పల్లి పంచాయతి ప్రత్యేకంగా నిర్మించిన ఆరు ఫర్లాంగుల గాంధిరోడ్డుకు కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు.

కలెక్టర్ శ్రీ వెంకటరత్నం, పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఎన్. వి సుబ్రహ్మణ్యం, కలెక్టర్ పి. ఎ. శ్రీ మహమ్మద్ ఆలి, ఆర్. డి. ఒ. శ్రీ టి. పాండురంగం, రోడ్లు డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. దుర్జటినారాయణ పుష్కరం ఏర్పాట్లు తనిఖి చేస్తున్నారు.

అమరావతిలో

అమరావతివద్ద మొన్న పదివేల మంది పుష్కర స్నానాలు చేశారు. ఇక్కడికి కూడా ఆర్. టి. సి. ప్రత్యేక బస్సులను నడుపుతోంది.

ఉపప్రధాని శ్రీ మొరార్జీ అక్టోబర్ 4న ప్రెసిడెంట్ జాన్సన్‌ను కలుసుకున్నప్పుడు, ఆయనకు గాంధిశతజయంతి ప్రచురణలను బహూకరించారు.

భారత, నేపాల్ దేశాల సహకారం

భాట్మండులో జరిగిన పౌరసన్మాన సభలో రాష్ట్రపతి జాకీర్ హుసేన్ ప్రశంస

కాట్మండు, అక్టోబరు 14: ఉభయ దేశాల లబివృద్ధికి భారత, నేపాల్‌ల మధ్య మరింత సహకారం అవసరమని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నిన్నక్కడ నొక్కి చెప్పారు.

తమ గౌరవార్థం భాట్మండు నగర పంచాయతీ చేసిన పౌర సన్మాన సభలో రాష్ట్రపతి మాట్లాడుతూ, పరస్పర సహకారానికి భారత, నేపాల్ దేశాలు మంచి ఉదాహరణగా వ్యవహరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ సహకారం మరింత రెట్టింపొందగలదనే తాము ఆశిస్తున్నామన్నారు.

టూరిజం అభివృద్ధికి భారత, నేపాల్ దేశాలు సమిష్టిగా కృషిచేయడం అవసరమని డాక్టర్ హుసేన్ చెప్పారు. బూరిస్ట్ పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యంగా పోఖ్రా, లుంబినీలను టూరిస్ట్ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి నేపాల్‌కు భారతదేశం పూర్తి సహకరించడానికి సిద్ధంగా ఉన్నదని రాష్ట్రపతి చెప్పారు.

కోసీ, గండక్ నదుల జలాలను సరిగా వినియోగించుకొనడానికి జరిగిన కృషి ఈనదుల వరదను అరికట్టడానికి తీసుకున్న చర్యలవల్ల ఉభయదేశాల ప్రజల అభివృద్ధి, సుఖజీవనాలలో సూతనాధ్యాయం ప్రారంభమైందన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్వహణలో సహకరించినందుకు నేపాల్‌కు భారతదేశ కృతజ్ఞతను తెలియజేశారు. భారతదేశ సహాయంతో నేపాల్‌లో 110 ప్రాజెక్టులు పూర్తి అయినాయనీ, ఇంకా అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అంటూ ఇందుకు రాష్ట్రపతి హర్షాన్ని వ్యక్తంచేశారు.

భాట్మండు శిల్ప శాస్త్రానికి రాష్ట్రపతి ప్రస్తుతిస్తూ, నవీన విధానాలను అనుసరించడంలో భాట్మండు ఒక్క ఆసియాలోనేకాక, ప్రపంచంలోనే అత్యంత సుందర నగరాలలో ఒకటి కాగలదన్నారు.

ఈ పౌర సన్మానం భాట్మండులోని హోటల్ ఎయిర్ థియేటరులో జరిగింది. ఎటేవతి అధ్యక్షుడు శ్రీ వాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఎన్. వి సుబ్రహ్మణ్యం, కలెక్టర్ పి. ఎ. శ్రీ మహమ్మద్ ఆలి, ఆర్. డి. ఒ. శ్రీ టి. పాండురంగం, రోడ్లు డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. దుర్జటినారాయణ పుష్కరం ఏర్పాట్లు తనిఖి చేస్తున్నారు.

అమరావతిలో

అమరావతివద్ద మొన్న పదివేల మంది పుష్కర స్నానాలు చేశారు. ఇక్కడికి కూడా ఆర్. టి. సి. ప్రత్యేక బస్సులను నడుపుతోంది.

అంతరిక్షంలో సమాగమనం

లబ్నాల్లో 7 అద్భుతచర్య

కేప్‌కెన్నెడీ, అక్టోబర్ 14 : అమెరికా ప్రయోగించిన అంతరిక్ష నౌకల అప్పోల్లో—7 మొన్న అంతరిక్షంలోని మరొక రాకెట్‌తో సమాగమనం సాధించింది. భవిష్యత్తులో జరుగనున్న చంద్రమండల యాత్ర ప్రయోగంలో అంతరిక్ష నౌకలు అంతరిక్షంలో చిక్కుకుపోతే రక్షించడానికి ఇటువంటి చర్య అవసరమవుతుంది.

అప్పోల్లో—7 రాకెట్‌ను సాటర్న్—1బి రాకెట్‌కు 23 మీటర్ల దూరంలో తీసుకువెళ్లి అప్పులో చోదకులు ఈ సమాగమనాన్ని సాధించారు.

అప్పులో—7 అంతరిక్ష నౌకలో ప్రయాణం చేస్తున్న ముగ్గురు రోదసీ యాత్రికులు షిర్రా, కన్నింగ్‌హామ్, ఈస్లీల రొంప, జలుబుతో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది.

అప్పులో—7 లో మరో నౌక సమాగమన చర్యను అంతరిక్ష యాత్రికులు చాలా పురాతన రకం పరికరాలతోనే సాధించారు. అపోలో—7తో సమాగమనం జరిపిన మరో నౌక సాటర్న్—1 నౌకకుకూడా అప్పులో 7 తోపాటుగానే ప్రయోగించారు.

భారత్‌లో కాశ్మీర్ విలీనానికి చట్టరీతా తిరుగు లేదు

బక్షీ ప్రకటన: 53 వరకు అబద్ధాల్లా ప్రకటనలే దీనిని బలపరచు చేస్తున్నాయని వివరణ

శ్రీనగర్, అక్టోబరు 14 : భారత్‌లో జమ్ము—కాశ్మీర్ విలీనీకరణ తిరుగులేనిది, చట్టంలో తాత్కాలికం అనేది ఏమీలేదు. భారత రాజ్యాంగంలో కానీ, బ్రిటిషు పార్లమెంటుచేసిన భారత స్వాతంత్ర్యం చట్టంలో గానీ, ఒకసారి విలీనీకరణ అయిన తరువాత దానిని తిరుగులేడే వీలు పొందుపరచబడలేదు. అని జమ్ము కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు నాయకుడు శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ నిన్న పేర్కొన్నారు.

విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, 1947 అగాయతు రాష్ట్ర సమష్టి నాయకత్వంలోని వివిధ నాయకులు చేసిన ఎన్నికటనలను తాము ఉదాహరణగా ఇవ్వగలమని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ వివరించారు.

షేక్ అబ్దుల్లా ఏర్పాటు చేసిన మహాసభలో తమ పార్టీ వైఖరిని గురించి శ్రీ బక్షీ ఈ క్రింది విధంగా వివరించారు. భారత్‌తో ఆవిచ్ఛిన్న సంబంధం, రాజ్యాంగంలో హామీలను కట్టుబడి వుండి పేదరికం, నిరక్షర, నిర్మూలనకు సాంఘిక పురోగతి, సాంఘిక న్యాయం వుండే పరిస్థితి ఏర్పడుటకు కృషి చేయుట, ప్రజలకుతమ పాలక వ్యవస్థను ఎన్నుకొనుటలో వారు నిర్వహించవలసిన పాత్ర గురించిన పరిజ్ఞానం వారికి కలుగజేయుట, అధికార వికేంద్రీకరణ, రాష్ట్రంలోని అన్ని అధికార విభాగాలకు సమర్థవంతమైన ఎన్నికలు సరిగా జరిపించటం ఇవి తమ పార్టీ వైఖరిగా శ్రీ బక్షీ వివరించారు.

రాష్ట్రంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ జరుగకపోవటమే "ఇర్దుబాటు సక్రమంగా లేకపోవడానికి సంబంధించిన సమస్యలన్నింటికీ కారణమని తాము అభిప్రాయపడుతున్నామనీ, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరపటమే అన్ని సమస్యలకు పరిష్కారానికి మార్గమని ఆయన నిరూపించారు.

స్థానికులైన ప్రముఖులను వారు లోగడ చేసిన వాగ్దానాలను ప్రకటనలను గుర్తుకు తెచ్చి శ్రీ బక్షీఘులాం మహమ్మద్ 1948 లో షేక్ అబ్దుల్లా ఈ క్రింది విధంగా అని వున్నారని ఇలా ఉదాహరించారు. "భారత్‌నుండి వేరుపోయే ఉద్దేశ్యం మాకు లేదు. భారత్‌తో విలీనీకరణ సంపూర్తిగా జరిగింది. కాశ్మీర్ రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక ప్రయోజనాలన్నీ ముమ్మాటికీ భారత్‌తో అక్షరమే తిరుగులేని విధంగా చేరిపోవడం స్థైర్యే ఆధారపడి వున్నవి అని నా విశ్వాసం" అని షేక్ అబ్దుల్లా 48 లో అన్నారని బక్షీ వివరించారు.

—:o:—

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ జర్మనీ అధ్యక్షునికి, ఆప్తుని స్థాన రాజకు వారి జన్మదినోత్సవాల సందర్భముగా రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ శుభాకాంక్షలు పంపారు.

పిడుగుపాటుకు అరవంగురి మృతి

మధురై, అక్టోబర్ 14 : ఇక్కడకు 6 మైళ్ల దూరంలో ఉన్న ఉత్తమపాలయం సమీపంలో పరిచేలో కోతల పని సాగిస్తున్న ఆరుగురు వ్యక్తులు ఈవేళ సాయంకాలం పిడుగుపాటువలన మృతిచెందారని ఇక్కడ అందిన సమాచారంద్వారా తెలియవచ్చింది.

భారీ వర్షాలు కురిసినమీదట తీవ్రంగా ఉరుములు, మెరుపులు సంభవించినట్లు ఆ వార్త వివరించింది. ఇతర వివరాలేవీ తెలియలేదు.

కేంద్ర మంత్రివర్గ అతి ముఖ్య సమావేశం

శుక్రవారంనాడు ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : వచ్చే శుక్రవారంనాడు జరిగే మంత్రివర్గ అత్యంత ముఖ్య సమావేశంలో పాల్గొనడానికి వీలుగా ఆ రోజున ఢిల్లీలో ఉండవలసిందని కేంద్రములోని కాబినెట్ మంత్రులందరికీ తెలియజేశారు.

ప్రస్తుతం ఉపప్రధాని శ్రీ మొరార్జీ సహా కొందరు మంత్రులు పర్యటనలో ఉన్నారు. వీరు అంతా ఆ రోజునకు ఢిల్లీకి రావడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవలసి ఉంది.

గత నెల 19న జరిగిన సమ్మెలో పాల్గొన్న కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమస్యను గురించి శుక్రవారంనాడు మంత్రివర్గం చర్చించవచ్చునని తెలుస్తోంది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈనెల 17న ఢిల్లీకి తిరిగి వస్తున్నారు.

—:o:—

'పెళ్ళి' నేరం

కేరళలో ఒక కళాశాల అనుసరించిన పద్ధతి

త్రివేంద్రం, అక్టోబర్ 14 : కొట్టాయం దగ్గరగల చెంగన్‌చెర్రీలోగల క్రైస్తవ కళాశాలలో 7 సం. లుగా అధ్యాపకురాలిగా పనిచేస్తున్న కుమారి ఉసాక్‌కోషి అకస్మాత్తుగా ఉద్యోగం తొలగించినట్లు తెలియజేశారు. ఆమె చేసిన నేరమల్లా కుమారి ప్రతిపత్తిని క్షీణింపగా మార్చుకోడమే. పెళ్లి చేసుకున్న నేరానికి ఆమెను ఉద్యోగంలో నుంచి తొలగించారట.

కాలికట్ జిల్లాలోని మంచాడ్ అనేచోట మరో కళాశాలలోని అధ్యాపకులకు 3 మాసాలుగా అసలు జీతాలే లేవుట. పైగా ఈ కళాశాలను నిర్వహిస్తున్న కమిటీ మానేజరు పంచాయితీమంత్రి శ్రీ పి.ఎం. అహమ్మద్‌కుట్టీ అనికూడా కేరళ ప్రభుత్వం కళాశాలల సంఘం అధ్యక్షుడు శ్రీ స్కారియా నెల్లడించారు.

ఒలింపిక్ హాకీ పోటీలో భారత్ న్యూజిలాండ్ గెలుపు

మెక్సికోసిటీ, అక్టోబర్ 14 : ఒలింపిక్ హాకీ పోటీలో నిన్న న్యూజిలాండ్2—1 స్కోరు తేడాతో ఇబ్బందికర ప్రదర్శన బరిలింపిక్ హాకీ ఛాంపియన్‌గా ఉన్న భారత్‌ను వోడించింది. ప్రాథమిక పోటీలో భారత్ వోడిపోవడం ఇదే ప్రథమం.

నిన్న యిక్కడ గ్రూప్—ఎ ఒలింపిక్ హాకీ పోటీలో అటు సగం వేళలో న్యూజిలాండ్ భారత్‌పై 2—0 ఆధిక్యతకు చేరుకొన్నది.

అటు ఇక్కడ సిక్స్‌హూకా గ్రౌండ్సులో జరిగింది.

న్యూజిలాండ్ జట్టులో పాత్ ధామ్సన్, జాన్ క్రిస్టియన్‌సెన్, జాన్ బోరన్, జారీ మెయిస్టర్ మొదలైనవారు ఉన్నారు.

సర్‌జక్ట్‌సింగ్ పాస్ చేయటంతో న్యూజిలాండ్‌కు పెనాల్టీకార్నర్ లభించింది. దానిలో న్యూజిలాండ్‌కు ఆధిక్యత ఏర్పడింది.

అటు సగంలో చివరి నిముషంలో సెంటర్ హాఫ్ నిల్సన్‌మెయిస్టర్ చెండను గోలుకొట్టారు.

అటు మూడడానికి దాదాపు 500 మంది వచ్చేశారు.

భారత జట్టులో శ్రీయుతులు ఆర్. క్రిస్టీ, ప్రీతిపాల్‌సింగ్, సర్‌జక్ట్‌సింగ్, బల్‌బీర్‌సింగ్ (సర్వీసెస్), జగ్‌జీత్‌సింగ్, హర్మిక్ సింగ్, బల్‌బీర్‌సింగ్ (రైల్వేలు), బాల్‌కిషన్, హర్‌బిందర్‌సింగ్, ఇందర్‌సింగ్, తర్సెమ్‌సింగ్ ఉన్నారు.

న్యూజిలాండ్ జట్టులో, లోజ్ నికోల్‌సన్, లోజర్ తోపీ, ఎలెస్‌పీటల్‌సన్, కీత్ ధామ్సన్, సిల్విస్ మెయిస్టర్, జాన్‌లస్కీ, బ్రూస్‌జక్స్, జాన్ క్రిస్టియన్‌సెన్, ఎలెనా, పీటింగ్టర్, జారీ మెయిస్టర్, జాన్‌బోరన్ ఉన్నారు.

